**International Biodiversity conference 2012 Sixth Day on 6th October 2012 in Hyderabad International Convention Centre**

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో ఆరవ రోజు అంతర్జాతీయ జీవవైవిధ్యం సదస్సు**

Though there is no new protocol to be signed in the city, the CoP-11 conference decisions will be released under the headline of Outcome of Hyderabad. Subjects on the agenda of biosafety and biodiversity will be included. CBD executive secretary Braulio Ferreira de Souza Dias said, “The decisions taken in Hyderabad on biodiversity will be brought out as Outcome of Hyderabad. And ‘Hyderabad Commitment to Ecosystem Restoration’ will be issued. There will be no new protocol. The main objective of CoP-11 is to promote ratification of the Nagoya Protocol.”

CBD In-situ and Ex-situ conservation programme officer Sarat Babu Gidda added, “Government of India along with agencies like United Nations Environment Programme, IUCN, Ramsar Convention, UN Convention on Climate Change and other bodies will be issued a document known as “Hyderabad Call” for concerted effort on restoration of degraded ecosystems. The call will be historic and Hyderabad’s name will be referred to in all future documents.” Mr Dias said, “Nagoya Protocol on Access Benefit Sharing is ratified by only six countries and 12 other countries, including India, are at a very advanced stage of ratifying them. By 2014 we are expecting it to come into force where 50 countries will ratify it.”

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ఆచరణలోకి దిగాల్సిన అవసరం వుందని గ్రీన్ గో ఫౌండర్, ప్రముఖ ఎన్విరాన్‌మెంట్ మోటివేటర్ జయ ప్రకాశ్ నంబారు పిలుపునిచ్చారు. రాజధానిలో జరుగుతున్న కాప్-11 సదస్సును పురస్కరించుకుని శుక్రవారం బేగంపేటలో షాదన్ కళాశాల విద్యార్థులకు పులికాట్, కొల్లేరు, అభయా రణ్యాలలో పులులతోపాటు, జంతుజాలాన్ని పరిరక్షించే అంశాలపై టాలెంట్ పోటీ నిర్వహించారు. నేటి విద్యార్థులు, యువత మీద భవిష్యత్తు ప్రపంచాన్ని కాపాడాల్సిన భాధ్యత ఉందని, మొక్కలు నాటడం, గాలి. నీరు, నేల కలుషి తాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలని విద్యార్థులకు నంబారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్యూ డైరెక్టర్లు వై.గంగాధర్‌రావు, వి.రాజ్‌కుమార్, గో

గ్రీన్ ఫౌండర్ జయప్రకాశ్, రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పురాణాల్లో... హిరణ్యాక్షుడు భూమిని చాపలా చుట్టేశాడు. విశ్వామిత్రుడు సృష్టికి ప్రతిసృష్టి చేశాడు. కృష్ణుడు తన చక్రం అడ్డుగా నిలిపి కృత్రిమ సూర్యాస్తమయం సృష్టించాడు. ఎందరో పౌరాణిక యోధులు... వారుణాస్త్రం ప్రయోగించి కుండపోత కురిపించారు.

అప్పుడెప్పుడో భూమి మొత్తాన్ని చాపగా చుట్టేయగా లేనిది, ఇప్పుడు భూమిపై ఉన్న కర్బన ఉద్గారాలను మూటగట్టి ఒక మూలన పడేయలేమా? ఒక్కదెబ్బతో గ్రీన్‌హౌస్ వాయువుల సమస్య తీరిపోతుంది కదా! అతినీలలోహిత కిరణాలు సోకుతాయని, ఎండలు మండుతున్నాయని భయపడటమెందుకు! సూర్య కిరణాలనే పక్కకు మళ్లించవచ్చు కదా!

కరువు కోరల్లో చిక్కుకుని విలవిల్లాడటమెందుకు? మేఘాలు ఉంటే తప్ప కుదరని మేఘమథనంతో అరకొరగా సంతృప్తి చెందడమెందుకు? కృత్రిమ మేఘాలను సృష్టించి... వాటినే 'జల జలా' వానలు కురిపించవచ్చు కదా! ఈ ఆలోచనలు కొత్తగా, వింతగా ఉన్నాయి కదూ! ఇవి వింత ఆలోచనలే కానీ... కొత్తవేమీ కావు. ఇప్పటికే దీనిపై కొందరు ప్రయోగాలు కూడా చేస్తున్నారు. జన్యు ఇంజనీరింగ్, బయో ఇంజనీరింగ్‌లాగా.... ఇది జియో ఇంజనీరింగ్! జీవ వైవిధ్య సదస్సులో అజెండాలో ఇది ప్రత్యేకాంశంగా చేరింది.

జియో ఇంజనీరింగ్ నిపుణులు... భూమ్మీద పెరుగుతున్న కర్బన ఉద్గారాలను చాప చుట్టి ఏదో ఒక మూల డంప్ చేస్తామంటున్నారు. సూర్య కిరణాలు నేరుగా భూమిని తాకకుండా అడ్డుకుంటామని చెబుతున్నారు. కృత్రిమ మేఘాలను సృష్టించి... వర్షాలు కురిపిస్తామని నొక్కి వక్కాణిస్తున్నారు. అంటే... ప్రకృతి గతినే మార్చేస్తామంటున్నారు.

ఇంకా చెప్పాలంటే... 'కృత్రిమ ప్రకృతి'ని సృష్టిస్తామని చెబుతున్నారు. అందుకే... జియో ఇంజనీరింగ్ అత్యంత వివాదాస్పదంగా మారింది. ఇలాంటి ప్రయోగాలవల్ల వినాశనం తప్పదని కొందరు శాస్త్రవేత్తలు ఆరోపిస్తున్నారు. ఈ అంశం 2010లో నగోయాలో జరిగిన

జీవ వైవిధ్య సదస్సులోనే చర్చకు వచ్చింది. జియో ఇంజనీరింగ్ ప్రయోగాలతో వినాశనం తప్పదనే ఆందోళన నేపథ్యంలో... వీటిపై అప్పట్లో నిషేధం విధించారు. కానీ.... కొన్ని దేశాల్లో గుట్టు చప్పుడు కాకుండా ప్రయోగాలు జరుగుతున్నట్లు బలమైన ఆరోపణలున్నాయి.

ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జీవ వైవిధ్య సదస్సులో... సోమవారం నుంచి అత్యంత కీలకమైన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్-11) చర్చలు మొదలుకానున్నాయి. ఈ అజెండాలో జియో ఇంజనీరింగ్ కూడా వచ్చి చేరింది. విశేషమేమిటంటే... జియో ఇంజనీరింగ్ ప్రయోగాలపై నిషేధం ఎత్తివేయించేందుకు ఐరోపా దేశాలు ప్రయత్నిస్తున్న నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకోవడం!

జియో ఇంజనీరింగ్ భూమి వ్యవస్థనే మార్చే పరిజ్ఞానం. దీని ద్వారా తలెత్తే విపరిణామాల సంగతి ఎలా ఉన్నప్పటికీ... జియో ఇంజనీరింగ్ రాజకీయ, వాణిజ్య ప్రయోజనాలు నానాటికీ పెరుగుతున్నాయి. దీంతో... కొన్ని సంపన్న దేశాల కన్ను ఈ ప్రయోగాలపై పడింది. నిజానికి... కాప్-11లో జియో ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని పరిశీలించడం, దాన్ని ఉపయోగించడంపై నిషేధం విధించారు. ఎట్టి పరిస్థితుల్లో జియో ఇంజనీరింగ్ ప్రయోగాలపై నిషేధం విధించాల్సిందేనని కొన్ని దేశాలు పట్టుబట్టాయి.

దీనికి సదస్సు ఆమోదం తెలిపింది. ఈ అంశంపై తిరిగి 2014లో జరిగే సదస్సులో చర్చించాలని కూడా తీర్మానించారు. అయితే... యూరోపియన్ దేశాలకు ఎందుకో, ఏమిటోగానీ ఉన్నట్టుండి జియో ఇంజనీరింగ్‌పై కన్ను పడింది. దీనిపై నిషేధం ఎత్తివేయించే దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి. దీంతో... ఈ సదస్సులోనే జియో ఇంజనీరింగ్‌పై చర్చకు అనుమతి లభించింది.

**ఏమిటి ముప్పు?**

* పర్యావరణానికి హాని చేసే కర్బన ఉద్గారాలను వీలైనంత తగ్గించడమే మనం చేయాల్సిన

పని. కానీ... విచ్చలవిడిగా వాటిని విడుదల చేసి, వాటిని బలవంతంగా మూటకట్టి పక్కన పడేయడం శాస్త్రీయంగా వివాదాస్పదం, ప్రమాదం!

* ప్రస్తుతం కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయోగాలను ఇది పక్కదోవ పట్టిస్తుంది.

* సముద్ర ఫెర్టిలైజేషన్ ద్వారా జలావరణ వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతాయి.

* జియో ఇంజనీరింగ్‌లో భాగంగా స్ట్రాటో ఆవరణంలోకి గంధకాన్ని పంపడం వల్ల ఓజోన్ పొర మరింత నాశనం అవుతుంది.

* భూమిపై ఒత్తిడి పెరుగుతుంది. బయోచార్జ్, బయో ఎనర్జీ విత్ కార్బన్ క్యాప్చర్ అండ్ స్టోరేజ్ (బీఈసీసీఎస్) వంటి పద్ధతుల ద్వారా పర్యావరణంపై ఎవరూ ఊహించలేని ప్రభావాలు పడతాయి.

* కార్బన్ లేదా బ యోమాస్‌ను భారీమొత్తంలో డంప్ చేయడం వల్ల భూమిలో ఉండే పోషక విలువలు దెబ్బతింటాయి.